



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 10 నవంబర్ 2025 పేజీలు 9


# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

▶▶ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం ▶▶ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, సీతక్క, ఎంపి మల్లు రవి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా చివరి రోజు ప్రచారంలో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు, మాజీ మేయర్‌లు, డిప్యూటీ మేయర్‌లు బోరంబండ బస్సు స్టాప్ వద్ద భారీ బహిరంగ సభ మాజీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో జరిగింది. చివరి రోజు కావడంతో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యేలు రాంచంద్ర నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి, మందుల సామెల్, యశస్వినిరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, చైర్మన్‌లు శోభరాణి, విజయ్ బాబు, ఖైరతాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ రోహిణ్‌రెడ్డి, కార్పొరేటర్ మస్తఫా, ఇతర ముఖ్య నాయకులతో కలిసి బోరబండ డివిజన్ బస్‌స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రజల ఆశీస్సులు కోరిన బాబా ఫసియుద్దీన్. ఈ సందర్భంగా మంత్రిలు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మిగతా 2లో



## అవినీతిలో కూరుకపోయిన బీఆర్ఎస్..

ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్ లాంటి పార్టీలను నమ్మవద్దు : బండి సంజయ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో మిగులు నిధుల ఉన్న చోట బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలు, అవినీతి కారణంగా నేడు అప్పుల పాలైందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండి పడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్‌నగర్ చౌరస్తాలో బీజేపీ పార్టీ నిర్వహించిన రోడ్‌షోలో బండి సంజయ్ మాట్లాడుతూ హిందువులు అంటే బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు చులకన భావం ఏర్పపర్చుకుంటున్నారు. ఇందుకు కారణం ఓటింగ్‌కు ఎక్కువ శాతం హిందువులు దూరంగా ఉండడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రచారానికి ముగింపు పలుకాలంటే రానున్న ఎన్నికల్లో అధిక శాతం హిందు అక్కాచెలెళ్ళు, అన్నాతమ్ముళ్ళు ఓటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేయడంతో పాటు ఇటు అభివృద్ధి సమపాలలో ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న బీజేపీని గెలిపించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇద్దామని పులుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటగా అధికారం చెలాయించిన కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు అవినీతి సొమ్మును అప్పుజప్పుడంతో నేడు అన్నా,చెల్లి, అల్లుడు అధికారం కోసం ప్రాకులాడుతున్నారు. దేశంలో ఎక్కువ శాతం అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఇక్కడ 10 యేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కేవలం కుటంబ పార్టీలుగా మిగిలిపోతున్నాయి తప్ప ప్రజల మంచి కోసం, అభివృద్ధిని కాంక్షిస్తు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం దేశ రక్షణకు ఎంత కృషి చేస్తుందో, ప్రజల సంక్షేమం కోసం అంతే చర్యలు తీసుకుటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నేటి వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చారు. ఒక్కసారి బీజేపీకి అండగా ఉంటు లంకాల దీపక్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వధించాలని బండి సంజయ్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ ఎమ్మెల్యేలు, డివిజన్ అధ్యక్ష్యులు లక్ష్మణ్, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం హంపి థియేటర్ లో కూచిపూడి నాట్య గురువు కళ్యాణి చంద్రశేఖర్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. మూషిక వాహన, జయ జనార్ధన, పుష్పాంజలి, విఘ్నేశ్వర ప్రార్థన, అయిగిరి నందిని, తరిత ఝుమ్, శ్రీమనారాయణ, సతులారా,సీతాకల్యాణ, శ్రీ విఘ్నరాజాం భజే, తిల్లాన, శివ శివ, నారాయణతే, శివతాండవం అంశాలు కళాకారులూ మోక్షిత, మన్యశ్రీ, లక్ష్మి ప్రసన్న, గుణ శ్రీ,ఆరాధ్య, వర్ణిక,హంవీక, సహస్ర, మహిమాన్విత, నిలేశా, ఉజ్వల లు ప్రదర్శించి మెప్పించారు.

సైబర్ నేరాల నివారణకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉధ్యమంలాగా

# విస్తృతంగా ప్రచారం

–డి.జి.పి. శివధర్‌రెడ్డి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: స్వీయ అవగాహనతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చుని,అందుకు సైబర్ నేరాల నివారణకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉధ్యమంలాగా విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర డి.జి.పి. శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత పదేళ్లుగా సైబర్ నేరాల సంఖ్య క్రమేణా పెరుగుతుందని,వాటి నివారణకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉధ్యమంలాగా ప్రచారం నిర్వహించాలని తగిన నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆది వారం కవాడిగూడలోని జలవాయు విహార్ కమ్యూనిటీహాల్‌లో "జాగృత్ హైద రాబాద్–సురక్షిత్ హైదరాబాద్" నినాదంతో తలపెట్టిన సైబర్ క్రైమ్స్ అవగాహన మిగతా 2లో

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి





**మొదటిపేజీ తరువాయి...** అభివృద్ధి, సంక్షేమం కావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నూతన సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలని, మీ సమస్యలకు అండగా నిలబడి, రేపటి తరానికి మెరుగైన భవిష్యత్తు కోసం ప్రజల పక్షపాతి అయిన నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటేసి అసెంబ్లీకి పంపించాలని కోరారు.

## మనుషుల మనసులను రంజిపజేసేవే కళలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : మనుషుల మనసులను కళలు రంజుపజేస్తాయని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి అన్నారు. కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై జరుగుతున్న మాయా వినోదం పేరిట మ్యాజిక్, మిమిక్రి , మైమ్ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ నరసింహా రెడ్డి పాల్గొని మాట్లాడారు. మైమ్ కు భాషా అవసరం లేదని అన్ని ప్రాంతాల వారినీ ఆకట్టుకునే గొప్ప కళ అని పేర్కొన్నారు . మిమిక్రీ, మ్యాజిక్ కళలు ప్రేక్షకులను ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షుడు గుమ్మడి గోపాల కృష్ణ మాట్లాడుతూ.. విదేశాలలో రంగస్థల కళలు ఆదరణ ఉందని తెలుగు నాటకాలకు ప్రేక్షకుల ఆసక్తి చూపకపోవడం శోచనీయమన్నారు. ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు మిమిక్రీ శ్రీనివాస్ మాటాడుతూ.. కళాకారులు పాత విధానంలోనే ప్రదర్శనలు ప్రదర్శించడం వల్ల ప్రేక్షకులకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖ ఇంద్ర జాలికుడు సామల వేణు మాట్లాడుతూ.. మూడు కళలకు చెందిన గొప్ప కళాకారులను ఒకే వేదిక పైకి చేర్చి కార్యక్రమాన్ని నిర్వహించి కళాకారులు కు ఉత్సాహన్ని కిన్నెర సంస్థ నింపారని తెలిపారు. కార్యక్రమంలో మైమ్ మధు తదితరులు పాల్గొనగా కిన్నెర రఘురాం స్వాగతం పలికారు. చొక్కాపు రమణ మల్లం రమేష్ జి వి ఎన్ రాజు ల సమన్వయంలో ఇరవై మంది కళాకారులు మ్యాజిక్, మిమిక్రి, మైమ్ ప్రదర్శనలు ప్రదర్శించారు.

### సైబర్ నేరాల నివారణకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంలాగా

# విస్తృతంగా ప్రచారం






**మొదటిపేజీ తరువాయి...** కార్యక్రమాన్ని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌తోకల్సి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించి, సైబర్ లోగో,క్యూ.ఆర్.కోడ్‌ను వారు లాంఛనంగా ఆవిష్కరించి,బ్యాడ్జిలను వాలంటీర్లకు అందజేశారు. అనంతరం రాష్ట్ర డి.జి.పి. శివధర్‌రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ సాధారణ సమస్యకాదని,ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని,ఫోన్‌కాల్,సోషల్ మీడియా,ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌తోనే నేరాలు చేస్తున్నారన్నారు. ఏవరు ధనవంతులు, ఏ లోకేషన్‌లో ఏవరు ఉంటారు,వయస్సువంటి వివరాలను అన్ని తెలుసుకుని సులువుగా టార్గెట్ చేస్తున్నారని, ఇంట్లో ఉన్న మహిళలు,వృద్దులు,గృహిణలు ప్రధాన లక్ష్యంగా మారుతున్నారని,ఇంట్లో ఒంటరిగానున్నప్పుడు ఫోన్లుచేసి,భయపెట్టి మోసం చేస్తున్నారన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సైబర బాధితులు తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నేరాల నివారణకు సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు. సైబర్ నేరాలకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో యువకులు,రిటైర్డు వ్యక్తులు,ప్రముఖులందరిని భాగస్వామ్యం కావాలని,ఒకరు పది మందికి, పది మంది ఇరవై మందికి చెబితే ఇది ఒక పెద్ద ఉధ్యమంలాగా మారుతుందన్నారు. ప్రతి ఇంటిలోనూ కనీసం ఒకరు ఈ మోసాల గురించి అవగాహన కల్గిన ఒక సైబర సింబా ఉంటే సమాజం అంతా సురక్షితంగా ఉంటుందన్నారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రసంగిస్తూ సైబర్ నేరాలబారినపడి హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రతి రోజు సగటున కోటి రూపాయలవదరకు పొగొట్టుకుంటున్నారని ఆయన ఆందోళనను వ్యక్తంచేశారు. ఆశ,భయాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని వీటి నియంత్రణకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో జాగృత్ హైదరాబాద్–సురక్షిత్ హైదరాబాద్ నినాదంతో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు అనుమానస్పద కాల్స్,లింక్స్,యాప్‌లను నమ్మవద్దని, ఒ.టి.పి.లు,పాస్ వర్డ్‌లు,బ్యాంకింగ్ వివరాలు,ఏవరితోను పుంచుకోవద్దని ఆయన సూచించారు. బలమైన పాస్ వర్డ్‌లను వాడాలని, సోషల్ మీడియాతో వ్యక్తిగత వివరాలను ఆజ్ఞాత వ్యక్తులతో పంచుకోవద్దని ఆయన హెచ్చరించారు. సైబర్ మోసానికి గురిఅయిన వారు తక్షణమే 1930 నెంబర్‌కు కాల్‌చేసి, తగిన సమాచారం ఇవ్వాలని, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రత్యేకంగా రాష్ట్ర డి.జి.పి.,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు క్రైమ్స్ సి.పి. ఎం. శ్రీనివాస్, జాయింట్ సి.పి. (ట్రాఫిక్ ) డి. జోయల్ డేవిస్,డి.సి.పి. (సైబర్ క్రైమ్) దార కవితతోపాటు అన్ని జోనల్ డి.సి.పి.లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనం.. ఆత్మీయ సమ్మేళనం



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రకృతితో విడదీయలేని బంధం మానవాళిది. అనాదిగా వస్తున్న వనభోజనాలతో మనుషుల మధ్య మరింత స్నేహసంబంధాలూ, ఆప్యాయతానుబంధాలూ వర్ధిల్లటానికి ఎంతో దోహదపడతాయని జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ అన్నారు. ఆదివారం మేడ్చల్ మండలం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ నందు శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, సూరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణలు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రముఖమైనదని, కానీ వారి పరిస్థితి నేడు దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన సహాయ సహకార విషయాలలో తాము బ్రాహ్మణులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల ఐకమత్యం చాలా కీలకమని అన్నారు. బ్రాహ్మణులు సంఘటితం కోసం కార్తీక వనభోజనాల లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఇలాంటి కార్యక్రమాలలో బ్రాహ్మణ కుటుంబాల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు దిత్య శృతి పాటిల్, మహతి, వరలక్ష్మి సాయి పుష్కల, ప్రొద్భల, అక్షల సాంప్రదాయ నృత్యాలు పేరి కావ్య, పేరి కామేశ్వరిల గీతాలతో ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం అతిథులను, దాతలు సౌరభ్ టాగూర్, హనుమంతరాయ శర్మ, రాంభాటి, మోచర్ల రవిశంకర్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ మంకాల, జగదీష్, జియ్యర్ కిరణ్ కుమారాచార్యులు దంపతులను సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు చక్రధారి శ్రీరామ శర్మ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్య స్వామి, సంఘం సభ్యులు శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, శివభాస్కర్, సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, మహిళా సభ్యులు రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, హైమ, గీత, శ్రావణి, రుచిత, సుందరి, సునీత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ క్రాంతి సంఘ్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల ప్రారంభం



### పాల్గొన్న కార్పోరేటర్ రాగుల – వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ప్రతినిధులు – క్రాంతి సంఘ్ సభ్యులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్ కాలనీ లోని ఆజాద్ క్రాంతి సంఘ్ కమ్యూనిటీ హాల్‌లో 22 లక్షల రూపాయల వ్యయంతో ఫ్లోరింగ్ వర్క్స్, కాంపౌండ్ వాల్ హైట్ ఎక్స్‌టెన్షన్, పిల్లలు ఆట వస్తువులు ఏర్పాటు పనులకు వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శంఖుస్తాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జగదీష్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి సంజయ్‌కుమార్, అసోసియేట్ ప్రసిడెంట్ భీరం శ్రీధర్, ఉపాధ్యక్షులు ఎంపి నరసింహారాజు, సంయుక్త కార్యదర్శి కాటం క్రాంతిగౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి కిరణ్‌గౌడ్, ఇంద్రసేనారెడ్డి, సత్యానారాయణ, వనస్థలిపురం సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు పి.రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. రాంప్రసాద్, కోశాధికారి కీసర కృష్ణారెడ్డి, ఆజాద్ క్రాంతి సంఘ్ సభ్యులు బాలు, గణేష్, పాండురంగారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అరుణ్‌జోగి, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం : నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని నర్సారెడ్డి భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇక్కడ ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వచ్చారని కానీ ఇప్పుడు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కాలనీ సమస్యలు ఇంత తక్కువ సమయంలోనే పూర్తిచేశామని అన్నారు. రేషన్ షాపులు ఏర్పాటు చేయటం, కాలనీలోకి బస్సు సౌకర్యం కల్పించడం, డబల్ బెడ్ రూమ్ సముదాయంలో అంబులెన్స్ సౌకర్యం, హిందూ, ముస్లిం, మైనారిటీ కులాలకు వేరువేరుగా స్మశాన వాటికలు, పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు, వీధి దీపాలు, ప్రమాదాలు నియంత్రణకై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలకు మేలు కలిగే ఎటువంటి పనైనా ప్రజా ప్రభుత్వంలో పూర్తిచేసి తీరుతామని దీనిని మనసులో గుర్తుంచుకొని ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు ఇచ్చే విధంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మీ నిర్ణయం ఉండాలని కోరారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి మీడియా రత్న అవార్డు అందుకున్న కృష్ణాదిశేషు






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కలం యోధులకు అభినందన మందార మాల కార్యక్రమంలో ప్రముఖ వాస్తు నిపుణులు, సామాజిక వేత్త కృష్ణాదిశేషు పెంటపాటిని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ, ప్రోగ్రాం కన్వీనర్ దోసపాటి వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్.టి.ఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి చేతుల మీదుగా మెమొంటో మీడియా రత్న అవార్డు, సర్టిఫికెట్ అందజేసి శాలువాతో సత్కరించారు. అయోధ్యరెడ్డి మాట్లాడుతూ ప్రజా పరిపాలనలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టుల పాత్ర కీలక మైనదన్నారు. కృష్ణాదిశేషు సుమారు నాలుగు దశాబ్దాలుగా ప్రముక పత్రికలకు సామాజిక అంశాలతో పాటు ముఖ్యంగా ఇంటికి సంబందించిన వాస్తు ఇల్లు కట్టుకునే విధానాలు సాధక బాధకాలు నిర్వహణ గురించి రాస్తున్నారు. ఇదే విధంగా నీటి ఎద్దడి నివారణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఆవశ్యకత ప్రాముఖ్యత వివరిస్తున్నారు. కృష్ణాదిశేషు గతంలో పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయంలో జ్యోతిర్వాస్తు పి.జి. డిప్లొమా కోర్స్ తయారు చేయడంలో సభ్యునిగా పాలుపంచుకొని తదనంతరం దశాబ్దకాలంగా పైగా ఫాకల్టీగా సేవలు అందించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ తరువాత కేంద్ర ప్రభుత్వ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్‌గా పని చేసిన కృష్ణాదిశేషు తరుచూ పత్రికారంగం పలు సామాజిక సాంస్కృతిక వేదికల ద్వారా సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉంటున్న ఆంధ్ర, తెలంగాణ తెలుగు రాష్ట్రాల ఆర్య వైశ్య కలం యోధులను ఒకే వేదిక మీదకు తీసుకురావడం వారిని సత్కరించడం సంతోషంగా ఉందన్నారు.

# కార్పొరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జక్కిడి రాంరెడ్డి కాలనీ వాసులు




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని జక్కిడి రాంరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ వర్కింగ్ ప్రసిడెంట్ జక్కిడి సంజీవరెడ్డి, కాలనీ అధ్యక్షులు నాగేందర్, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్, కాలనీ ఉపాధ్యక్షులు సంధ్య, జనరల్ సెక్రటరీ రాజేష్, జాయింట్ సెక్రటరీ సిద్దార్ధగౌడ్, లక్ష్మణ్‌యాదవ్, ట్రెజరర్ ప్రశాంత్‌రెడ్డి, కన్వీనర్ సంతోష్, కార్యవర్గ సభ్యులు కవిత, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, వెంకటేశ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రాహ్మణ ఐక్యవేదిక కార్తీక వనభోజనాలు




హైదరబాద్,మేజర్న్యూస్ః మణికొండ శ్రీ గాయత్రీ బ్రాహ్మణ ఐక్యవేదిక మణికొండ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది అత్యంత వేడుకగా మణికొండలో ఖాజా గూడా కొండపై వెలసిన శ్రీఅనంత పద్మనాభ స్వామి వారి దేవస్థానం ప్రాంగణం లో జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులుగా విశ్రాంతి డిజిపి అరవింద రావు , గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ తెలుగు సినీ సంగీత దర్శకులు స్వర వీణాపాణి , ప్రఖ్యాత టిటిడి చిత్రకారులు కూచి సాయి శంకర్ , యూట్యూబ్ మరియు తెలుగు సినీ కళా కారులు పళని స్వామి , జ్యోతిష్య శాస్త్ర పండితులు పరిశోధకులు ఉపద్రష్ట సూర్య నారాయణ మూర్తి విశ్రాంతి చీఫ్ ఇంజనీర్ మరియు జ్యోతిష్య శాస్త్ర నిపుణులు డాక్టర్ హరి ఉమాకాంత్ రావు విచ్చేసి వారి విలువైన సందేశాన్ని అందించారు. సుమారు 300 కు పైగా బ్రాహ్మణ కుటుంబ సభ్యులు విచ్చేసి ఆద్యంతం ఆట పాట లతో ఉత్సా హంగా పాల్గొని. వన సమారాధన జయప్రదం చేసినందుకు కార్య నిర్వా హక సభ్యులు కాశీనాథ్ శాస్త్రి ఈవీఎస్ మూర్తి , శ్రీముక్తేశ్వరరావు ,జిపి రావు సుబ్ర హ్మ ణ్యం శశికిరణ్ రవీంద్రతేజస్వి . ఫణీంద్ర రంజిత్ ధన్యవాదాలు తెలియ జేశారు.

## చందన బ్రదర్స్ లక్కీ కూపన్ ను తీసిన పి ఎస్ ఆర్ కె భగవాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:చందన బ్రదర్స్ లో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీ డీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కే భగవాన్ భగవాన్ ను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారి చేతుల మీదగా లక్కీ కూపన్ తీయడం జరిగింది. చందన బ్రదర్స్ దీపావళి సేల్స్ సందర్భంగా లక్కీ కూపన్ ఏర్పాటు చేయగా లక్కీ డ్రా లో కూపన్ పి ఎస్ ఆర్ కే భగవాన్ చిత్రంలో తీశారు. లక్కీ కూపన్ దుర్గా పేరు రావటం జరిగినది పది గ్రాముల నక్లీస్ డ్రాలో గెలుపొందారు. ఈ సందర్భంగా పి ఎస్ ఆర్ కే భగవాన్ ప్రస్తుత తరుణంలో దీపావళి లక్కీ డీప్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చందన బ్రదర్స్ ఓనర్ ఆనంద్, కేకే నగేష్, కిరణ్, సుందరం, రఘురాం, శ్రీనివాస్, చక్రవర్తి, రాము, రాంబాబు, ఫణి, జగదీష్, రాజా, సుభాష్, బాలరాజు, భాషా, కౌశిక్, మారుతి, వెంకట్రావు వెంకటేశ్వరరావు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపన్న చేసిన సేవను గౌరవిస్తు మాగంటి సునితను గెలిపించండి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత 15 యేండ్లుగా మీకు అండగా ఉంటు సమయపాలన లేకుండా సేవలు అంధించిన దివంగత నేత మాగంటి గోపీనాథ్‌ను గౌరవిస్తు ఉప ఎన్నికల బరిలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆయన సతీమణి మాగంటి సునితా గోపీనాథ్‌ను కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్విధించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రహ్మత్‌నగర్ డివిజన్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ప్రచారానికి చివరి రోజు సందర్భంగా ఆదివారం శ్రీరాంనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకున్న పరిస్థితులు కలిపించడంలేదన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలి. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, కేసీఆర్ కిట్లు లాంటి సంక్షేమ పథకాలు అమలు పరిచిన బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటు రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునితను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరుణ్ డెవలపర్స్ వారిచే ముచ్చెర్ల హైవె పై మరో వెంచర్

### బ్రోచర్ ఆవిష్కరించిన కర్నూల్ జిల్లా టిడిపి అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃరియల్ రంగంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్న వరుణ్ డెవలపర్స్ వారు ముచ్చెర్ల హైవే పై మరో ప్రతిష్టాత్మకమైన వెంచర్‌ను ప్రారంభిస్తున్నారు. దానికి సంబందించిన బ్రోచర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్నూల్ జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి హాజరై వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. కె. రమేష్ నాయుడు, డైరెక్టర్స్‌తో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు తమ సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ప్లాట్లను విక్రయిస్తు తమకంటు సమాజంలో మంచి పేరు సాధించుకున్న వరుణ్ డెవలపర్స్ వారి సేవలు హర్షణీయమని ఈ సందర్భంగా తిక్కారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జాయ్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ సుగుణరెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ సంధ్య, వెంకటేష్, బలక్రిష్ణ, కృష్ణారెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తినగర్‌లో సిసి రోడ్డు పనుల ప్రారంభం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తినగర్ రోడ్ నెంబర్ 10/1లో సిసి రోడ్డు ను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శక్తినగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్బనగోని అజయ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎండి ఖాదర్, కొత్త కిష్టయ్య ముదిరాజ్, వంగాల రామ్‌రెడ్డి, సురగంటి యాదవరెడ్డి, మహాలింగం నేత, నాయిని రామ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సరిపల్లి రాజేష్, మద్ది యాదగిరిరెడ్డి, వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, పొడిసెట్టి సత్యనారాయణ, పాశం సుభాష్‌రెడ్డి, మామిళ్ల రవీందర్‌రెడ్డి, జంగారెడ్డి, ప్రీతం శ్రీధర్, సంతోష్‌రెడ్డి, జింకపల్లి రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, గాదె శ్రీధర్‌గుప్తా, మురళిగుప్తా, వెంకటేశ్వర్లు గుప్తా, గుట్టల రాజు, శేఖర్‌రెడ్డి, మిరియాల ఆనంద్, రత్నాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుముద్రాల సంతోష్‌గుప్తా, ఎండి సలీం, దాసోజు కృష్ణమాచారి, మహిళా సోదరీమణులు కొత్త వినోదమ్మ, సిహెచ్. నాగలక్ష్మి గుప్తా, జాకీర్ హుస్సేన్, ఎండి పాషా, గంధం శ్రీధర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నరసింహ, విష్ణువర్దన్‌రెడ్డి, నర్సారెడ్డి, తదితర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

▶▶ తెలంగాణను అభివృద్ధి చేసేది, ప్రజల సంక్షేమం కోరేది కాంగ్రెస్ ఒక్కటే ▶▶ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ప్రజల ఆకాంక్షను గౌరవిస్తు ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను బహుమితిగా ఇచ్చిన సోనియా గాంధీ న్యాయకత్వానికి తెలంగాణ ప్రజలు నేడు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఫాతిమానగర్, నట్‌రాజ్‌నగర్, న్యూ సుల్తాన్‌నగర్ బస్తీలకు చెందిన పలువురు మైనార్టీ నేతలు 150 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా వారికి కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశగా ఉన్న రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందిదంటే ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఫలితమే ఇందుకు కారణం అని ఉద్ఘాటించారు. ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణను అభివృద్ధి చేసేది, ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు పరుచేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం 150 కోట్ల అభివృద్ధి పనులు చేస్తుందని తెలియజేస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంకొంత బలం చేకూరాలంటే రానున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు అనివార్యమని ప్రజలకు సూచించారు.

ఆది శ్రీనివాస్ ఆద్వర్యంలో

ఛత్రపతి శివాజీనగర్‌కు చెందిన ప్రతిపక్ష పార్టీ నేతలు 50 మంది కార్యకర్తలతో కలిసి హస్తం పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి కుండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , కార్పొరేషన్ చైర్మెన్ వెంకటరామి రెడ్డి, పీజేఆర్ కూతురు, కార్పొరేటర్ విజయా రెడ్డి, ఎర్రగడ్డ మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం

▶▶ మీ సమస్యలకు పరిష్కారం నవీన్ యాదవ్‌తోనే సాధ్యం

▶▶ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ ఉప ఎన్నికల ప్రచారానికి సమయం ముగుస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆదివారం నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎస్పీఆర్‌హిల్స్ నుండి కార్మికనగర్ వరకు జరిగిన ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరై గడిచిన 22 యేండ్ల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నలుదిక్కుల ఉన్న ఊర్లు, కాలనీ, బస్తీలలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ముందుగా కృషి చేస్తుంది. ఇందులో భాగంగా ఎక్కువ శాతం పేదమద్య తరగతి ప్రజలు నివసిస్తున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దూరం చేయాలన్న తలంపుతో కోట్ల రుపాయల ఖర్చుతో అభివృద్ధి పనులు చేపడుతున్నాము. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని భావించి అర్హులైన వారిని గుర్తించే విధంగా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియ పారంభించడం జరిగిందని తెలియజేస్తు గత 20 యేండ్లుగా ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటు మీకు అండగా నిలుస్తున్న నవీన్ యాదవ్‌కు అధిష్టానం కాంగ్రెస్ టికెట్ ఇచ్చి మనకు అప్పజెప్పింది. మీ సమస్యలకు పరిష్కారాం లభించాలన్న, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అని విధాల అభివృద్ధి చెందాలన్న అవినీతరహితుడైన నవీన్ యాదవ్ లాంటి నాయకునితోనే సాధ్యపడుతుందని సూచిస్తు రానున్న ఎన్నికల్లో ప్రతీ వక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీతో నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కార్పొరేషన్ చైర్మెన్ మాల్ రెడ్డి రామ్‌రెడ్డి, కార్పొరేటర్లు సీఎన్.రెడ్డి, విజయా రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భవాని శంకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాఖాహారం – అమృతాహారం – ఆరోగ్యమే మహా భాగ్యం

## మైత్రేయ బుద్ధా పిరమిడ్ ధ్యాన శిక్షణా కేంద్రం వారిచే వనస్థలిలో మెగా శాకాహార ర్యాలీ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశారీరక ఆరోగ్యం – మానసిక ప్రశాంతత – బుద్ధి సూక్ష్మ్త – ఏకాగ్రత – జ్ఞాపక శక్తి – ఆత్మ విశ్వాసం – పరస్పర అవగాహన అన్ని కూడా ధ్యానంతోనే సమకూరుతాయి. చెట్టు బాగుండాలి అంటే వేరు బాగుండాలి – మనిషి బాగుండాలి అంటే మనసు బాగుండాలి మనసు బాగుండేందుకు ధ్యానం అవసరం. కోపం వచ్చిన ఒక్క క్షణాన్ని అదుపులో ఉంచుకోగలిగితే, బాధ పడే వేయి క్షణాల్ని నుంచి మనం తప్పించుకోవచ్చు, కోపాన్ని తగ్గించుకొనేందుకే ధ్యానం. కోట్లు ఉన్న వారు కోటీశ్వరులు కాదు – కోరికలు లేని వారే కోటీశ్వరులు కోరికలు జయించేందుకే ధ్యానం. ఆభరణములు వేరయిననూ బంగారమొక్కటే పశుపక్షాదులు, మనుషులూ వేరైననూ పరమాత్మ ఒక్కటే అని తెలుసుకునేందుకే ధ్యానం. బ్రహ్మర్షి పితామహయ పత్రీజీ దివ్య స్ఫూర్తితో మైత్రేయ బుద్ధా పిరమిడ్ ధ్యాన శిక్షణా కేంద్రం వారిచే ఆదివారం వనస్థలిపురంలో మెగా శాఖా హార ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మహిళలు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని శాఖాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం – ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం – జీవహింస మహాపాపం – మన పాపాలే మన రోగాలు అంటు నినదిస్తు వనస్థలి వీధుల్లో ర్యాలీ జరిగింది. అనంతరం హుడా సాయినగర్ లోని పిరమిడ్ ధ్యాన కేంద్రం వద్ద జరిగిన సమావేశం జరిగింది. నోటిలోని మాట నుదుటి మీద వ్రాత, ముక్కులోని గాలి ముక్తికి మలిదారి, స్నానం దేహాన్ని శుద్ధి చేస్తుంది. మౌనము మనస్సును శుద్ధి చేస్తుంది. మనకు అవసర ం మేర ధనం మనల్ని కాపాడితే, మన అవసరాలకు మించిన ధనాన్ని మనం కాపాడాలి అని ఈ సందర్భంగా ధ్యాన శిక్షణా కేంద్రం ప్రతినిధులు పులి రామ్మోహన్‌రావు, నక్కా శ్రీనివాస్ యాదవ్ లు తెలిపారు. శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని, ధ్యానం మనస్సును, శరీరాన్ని శుద్ధంగా ఉంచుతాయని వారు పేర్కొన్నారు.




# ఘనంగా హజరత్ జిందాషా మదార్ ఉర్సు ఉత్సవం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, గాంధీ నగర్ లో ఆదివారం హజరత్ జిందాషా మదార్ (రెహమతుల్లా ఆలే ) ఉర్సు ఉత్సవాలు దర్గా కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా నిర్వహించే ఈ వేడుకల్లో పాల్గొనటానికి స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేసి సందల్ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజరత్ జిందాషా మదార్ ప్రజలందరిని చల్లగా చూడాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.సిరాజ్, ఎండి రియాజ్, షైక్ బాబు మియా, ఎండీ రషీద్, షైక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో 18వ పడి పూజ మహొత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ 25వ డివిజన్ అధ్యక్షులు ఆవుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం 18వ పడిపూజ మహొత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మహొత్సవంలో శ్రీనివాస్ నగర్ శ్రీ ధర్మ శాస్త్ర దేవాలయంలో బ్రహ్మశ్రీ నాగార్జున ఆచార్యులు (లాలు స్వామి) ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ మహొత్సవంలో శ్రీనివాస్ నగర్ శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ చైర్మెన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రఘూవేంద్ర రావు, చిట్ల దివాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, సతీష్, హరి, నాయకులు దశరథ్, సత్యనారాయణ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రచార జోరు - యూసఫ్ గూడా బస్తీలో నవీన్ యాదవ్ పాదయాత్ర



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చివరి రోజు ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గారు బలంగా కొనసాగించారు. యూసఫ్ గూడా బస్తి పరిధిలో గల్లీ గల్లీ పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలతో ముఖాముఖి సమావేశమయ్యారు. పాదయాత్ర సందర్భంగా బస్తీలోని మహిళలు, ఇంటింటి ప్రజలు "విజయం నీదే తమ్ముడూ" అంటూ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. గల్లీ అంతా "జై నవీన్ అన్న%ా% జై కాంగ్రెస్" నినాదాలతో మార్మోగింది. చివరి రోజు ప్రచారానికి భారీగా తరలివచ్చిన స్థానికులు తమ మద్దతును బహిర్గతంగా ప్రకటిం చడంతో కాంగ్రెస్ శిబిరంలో ఉత్సాహం నెలకొంది. జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ జైత్రయాత్రకు ఇది నిదర్శనమని పార్టీ నేతలు తెలిపారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా నవీన్ యాదవ్ గారు కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను ప్రజలకు అందజేసి,





అభివృద్ధి పథం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపైనే ఓటు వేయాలని కోరారు. అలాగే యూసఫ్ గూడా బస్తిలోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి అర్పించి వీరులకు నివాళు లర్పించారు. మీ సమస్యలు%ా% మీ కష్టాలు%ా% మీ ఆశలు%ా% అవే నా బాధ్యత. మీ నమ్మకానికి వందనం" అని నవీన్ యాదవ్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల కోసం ఆశించకుండా అడుగు వేయాలి

**- రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్**   **- ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ , సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, సినీ హీరో ఆవల కిరణ్ కుమార్ ,జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం దగ్గర కావాలంటే సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. అధికారుల నుంచి ప్రభుత్వ సమాచారం పొందడం పౌరుల హక్కుగా తెలిపారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ స్థాపించి సంవత్సరం పూర్తి చేసుకోవడం శుభపరిణామంగా అభివర్ణించారు. సంస్థను పట్టుదలగా నడుపుతున్న డాక్టర్ చంటి ముదురాజును ఈ సందర్భంగా అభినందించారు.ఈ సంవత్సర కాలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేయడం సంతోషకరమన్నారు.అనంతరం చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, ఆలస్యం, లంచగొండితనం వంటి అంశాలపై ఆర్.టి.ఐ దరఖాస్తులు సమర్పించామని అన్నారు.ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడం,ప్రజలకు అందని సేవలను వెలుగులోకి తేవడం చేశామని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రతి జిల్లాలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం, యువతను సమాచార హక్కు ఉద్యమంలో భాగం చేయడం, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా నిలవడం వంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఆ సంస్థ కార్యకర్తలు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తారని అన్నారు. చివరగా సభ్యులంతా కేక్ కట్ చేసి, ముఖ్య అతిథిని శాలువతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రాఘవేంద్ర, అధికార ప్రతినిధి కాశీ సతీష్ కుమార్, కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, ప్రకాష్ పటేల్ , రాజశేఖర్, రామకృష్ణ, మల్లేష్, రమ్యశ్రీ, సౌజన్య, ప్రియా, ప్రవీణ్, రాములు తదితరులు పాల్గొన్నారు

# మాగంటి గోపీనాథ్ మరణంపై మాకు అనుమానాలు ఉన్నాయి

### గోపీనాథ్ తల్లి మహానందకుమారి సంచలన వ్యాఖ్యలు




సోమాజిగూడ/మేజర్ న్యూస్:మాగంటి గోపీనాథ్ మరణంపై మాకు అనుమానాలు ఉన్నాయి  దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై ఆయన తల్లి మహానంద కుమారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గోపీనాథ్ మరణం మిస్టరీగా అనిపిస్తోందని, తమకు అనుమానాలున్నాయని అన్నారు. ఆయన ఎప్పుడు చనిపోయారన్నది తల్లిగా తనకే తెలీదన్నారు. 'జూన్ 6న చనిపోయారా.. 8న చనిపోయారా?' అన్నదీ సందేహంగానే ఉందన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాగంటి మొదటి భార్య మాలిని, ఆమె కుమారుడు తారక్‌తో కలిసి మహానంద కుమారి మీడియాతో మాట్లాడారు. " కేటీఆర్ వచ్చిన తర్వాత మరణవార్తను బయటకు చెప్పారు. గోపీనాథ్ 3 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై గొప్ప పేరు తెచ్చుకున్నారు. అలాంటి వ్యక్తి ఆస్పత్రిలో ఉంటే.. ఒక్క రోజు కూడా చూడటానికి టైమ్ ఇవ్వలేదు. ఒక్క అటెండర్‌ను కూడా పెట్టలేదు. గోపీనాథ్ జూన్ 8న చనిపోయారని చెప్పారు.

లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మొదటి భార్య, బిడ్డలు, నా పేరు కూడా లేదు. మొదటి భార్యతో విడాకులు కూడా కాలేదు. నేను గోపీనాథ్‌తో సునీత పెళ్లి చేయలేదు. ఫ్యామిలీ సర్టిఫికెట్‌లో మా పేరు లేదు. కేటీఆర్ వెంట పరుగెత్తి నాకు జరిగిన అన్యాయం గురించి చెప్పాలి అనుకుంటే ఆయన కూడా వినలేదు. ఇది డబ్బు సమస్య కాదు. మాకు గుర్తింపు లేదు. అందుకే మీడియా ముందుకొచ్చాం. తల్లిగా ఎంతో బాధపడుతున్నా. గోపినాథ్ తల్లిగా కేటీఆర్ తనను కనీసం కలవలేదు, సునీతకు టికెట్ ఇచ్చేటప్పుడు కేటీఆర్ మాకు కనీసం సమాచారం ఇవ్వలేదు. నాకు 93 ఏళ్ల వయసులో ఇలా బయటకు రావడం బాధగా ఉంది. మాకు ఏ పార్టీతో సంభందం లేదు. మాకు అన్యాయం జరిగింది. గోపీనాథ్ మొదటి భార్య, కుమారుడికి గుర్తింపు ఉండాలి కదా. మాలిని ఎంతో బాధపడుతోంది. ఎన్నో అవమానాలు పడింది. వద్దు అనుకుంటే మొదటి భార్యతో ఎప్పుడో విడాకులు తీసుకునేవాడు. అలా జరగలేదు అంటే.. సాఫ్ట్ కార్నర్ ఉన్నట్లే కదా. నలుగురిలో నిరూపించుకోవాలనే బయటకు వచ్చాం. నా పెద్ద కొడుకు కూడా టికెట్ కోసం ప్రయత్నించాడు. గోపీనాథ్ తల్లిగా నాకు అడగాల్సిన హక్కులేదా? లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మా పేర్లు లేవని ఆగస్టు 11 నుంచి తహసీల్దార్ కార్యాయానికి వెళ్లి వస్తున్నాం. ఈ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు" అని అన్నారు.మాకు గుర్తింపు లేదు: తారక్ ప్రద్యుమ్న "నా పాస్‌పోర్ట్, ఇతర పత్రాల్లో తండ్రిగా గోపీనాథ్ పేరే ఉంది. చట్ట పరంగా కూడా అన్ని సక్రమంగా ఉన్నాయి. %వీ=ూ% ఆఫీస్ లో కూడా సబ్మిట్ చేశాను. మా అమ్మతో చట్టపరంగా విడాకులు కాలేదు. తారక్ అంటే ఎవరో తెలియదన్న మాగంటి సునీత.. జూన్ 6న నాకు మొదటి సారి ఫోన్ చేశారు. ఎవరో తెలియకపోతే.. ఎందుకు ఫోన్ చేసినట్లు? గ్రాడ్యుయేషన్ డేకి రావాలని మా నాన్న అనుకున్నారు. కానీ, హఠాత్తుగా చనిపోయారు. సునీత నాకు ఫోన్ చేసి.. నువ్వు ఇండియా రావాల్సిన అవసరం లేదు. రెజ్యూమె పంపించు కేటీఆర్ అంకుల్ కంపెనీస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. మా పెద్దనాన్న మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారు. జూన్ 25న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అప్లై చేశారు.  అప్పుడు అఫిడవిట్‌లో ఎవరి పేర్లు పెట్టారో నాకు తెలియదు. మా అమ్మ, నాన్నమ్మ, నా పేర్లను లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో పెట్టాలి" అని కోరారు.



ఆదివారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని నల్లగుట్ట బస్తీ శ్రీ కనక దుర్గమ్మ ఆల యంలో నిర్వహించిన 16వ వార్షిక ఉత్సవ పూజల్లో అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్ డివిజన్ నాయకులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.తదనంతరం నల్లగుట్ట ఎఫ్ లైన్ ప్రాంతంలోని స్థానిక ముస్లిం సోదరులు నిర్వహించిన "గియార్మీ షరీఫ్ / పీర్ ఘౌస్-ఏ-ఆజం దస్తగీర్ (రహ్మతుల్లా అలైహ్)" కార్యక్రమంలో పాల్గొని ఫాతిహా ప్రార్థనల్లో కూడా భక్తిపూర్వకంగా పాల్గొన్నారు.సికింద్రాబాద్ మేజర్ న్యూస్ :



# సీఎం హామీతో కోటి సంబరం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవం చాలా ఘనంగా జరిగింది.  సీ ఎం  రేవంత్ రెడ్డి తన జన్మదినం రోజు కోటి దీపోత్సవం కొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. వచ్చే ఏడాది నుంచి ఈ కోటి దీపోత్సవం అధికారిక పండుగగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్.!!

## షాలిబండలోని షమా ప్యాలెస్‌లో సౌత్ జోన్ పోలీసు అధికార,సిబ్బందికి దిశ,నిర్దేశం చేసిన డి.సి.పి. స్నేహా మెహ్రా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర డి.సి.పి.,శివధర్‌రెడ్డి,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌ల ఆదేశాలమేరకు సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా శనివారం షాలిబండలోని షమా ప్యాలెస్‌లో ప్రత్యేకంగా జోన్‌కు సంబంధించిన పోలీసు అధికార,సిబ్బందికి ప్రత్యేకంగా దిశా,నిర్దేశనం కార్యక్రమాన్ని చేపట్టి, తమకు అప్పగించిన విధులపట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండ, విధులు నిర్వహించాలని,ప్రజల ఫిర్యాదులపట్ల వెంటనే స్పందించాలని డి.సి.పి. సూచించారు.

## దిశా నిర్దేశం కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రల్ జోన్ డి.సి.పి. కె.శిల్పవల్లి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర డి.సి.పి.,శివధర్‌రెడ్డి,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌ల ఆదేశాలమేరకు సెంట్రల్‌జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ ఆదివారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని రెడ్‌రోజ్ గార్డెన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దిశా,నిర్దేశం రోడ్ మ్యాప్ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ పాల్గొని జోన్ పరిధికి చెందిన పోలీసు అధికార,సిబ్బందికి తగిన దిశా,నిర్దేశం చేశారు. రాష్ట్ర డి.జి.పి.,నగర పోలీస్ కమీషనర్‌లు జారీచేసిన గైడ్ లైన్స్ ప్రకారం ప్రతి ఒక్కరు పూర్తిగా విధులు నిర్వహించి, పోలీసు శాఖ పేరు,ప్రతిష్టను పెంచాలని,ప్రజలతో మమేకంఅయి,వారి సాధక బాధలను,వారి సమస్యలను పూర్తిగా శ్రద్ధగా విని,వారికి తగిన న్యాయం చేయాలన్నారు. తమకు అప్పగించిన విధులపట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండ, విధులు నిర్వహించి,ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వెంటనే స్పందించాలని డి.సి.పి. కె. శిల్పవల్లీ సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ అదనపు డి.సి.పి.తోపాటు ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు,అదనపు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ఆటో డ్రైవర్లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆటో డ్రైవర్స్ జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జేఏసీ నేతలు వేముల మారయ్య, అమానుల్లా ఖాన్ లు ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. ఉచిత బస్సు పథకం ఆటో డ్రైవర్లకు ఉరితాడుగా మారిందని అన్నారు. సంవత్సరానికి రూ .12 వేలు, సంక్షేమ బోర్డు, ఆటో నగరాల ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి తమను మోసగించిందని అన్నారు. ఈ రెండేళ్లలో దాదాపు 163 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ పరిధిలో ఉన్న 6 నుంచి 7 వేల మంది ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ వ్యతిరేకంగా తమ ఓటును వినియోగించుకోవాలని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేతలు రమేష్, రామంజి, పెద్దిరాజు, శ్రీనివాస్, శ్రీరామ్, పాండు నాయక్, పాషా, వెంకన్న, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలకూ టీకాలు అవసరం

- 50 ఏళ్లు దాటిన తర్వాత తగ్గే రోగనిరోధక శక్తి
- పలు రకాల ఇన్ఫెక్షన్లు వ్యాపించే అవకాశం
- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రవితేజ బుద్ధ సూచన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : టీకాలు అనగానే అందరూ చిన్నపిల్లలకు ఇచ్చేవనే అనుకుంటారు. కానీ వాస్తవానికి పుట్టిన శిశువుల నుంచి 95 ఏళ్ల వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ కొన్ని రకాల టీకాలు అవసరం అవుతాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటినప్పటి నుంచి ప్రతి ఒక్కరూ వైద్యులను సంప్రదించి ఎప్పటికప్పుడు తగిన టీకాలు తీసుకోవడం ద్వారా కొన్ని ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవచ్చు. అంతర్జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా ఈ విషయం గురించి ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవితేజ బుద్ధ పలు వివరాలు తెలిపారు.

ఇమ్యునైజేషన్ అంటే శరీరంలో రోగనిరోధక శక్తిని అభివృద్ధి చేయడానికి ఇచ్చే టీకాలు. చిన్నప్పటి నుంచే ఆరోగ్యం కాపాడేందుకు వివిధ రకాల టీకాలు అందుబాటులో ఉన్నాయి. శిశువుల నుంచి వృద్ధుల వరకు, 95 ఏళ్ల వయస్సు వరకు కూడా కొన్ని టీకాలు సిఫారసు చేస్తారు. అందులో ముఖ్యంగా న్యుమోనియా టీకా, ఇన్‌ఫ్లుయెంజా టీకా, అలాగే ష్రింగిల్స్ టీకా పెద్దవారికి అత్యంత అవసరం. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించేందుకు హెచ్‌పీవీ టీకా కూడా చాలా ఉపయోగకరం.50 ఏళ్లకు పైబడిన వయస్సులో శరీర రోగనిరోధకశక్తి తగ్గిపోతుంది. దీంతో వైరస్‌లు, బాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, కేన్సర్, మూత్రపిండాల, కాలేయ సమస్యలు, అవయవ మార్పిడి చేయించుకున్నవారు.. ఇలాంటి వారికి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఎక్కువ. ఇలాంటి వారికైతే 40 ఏళ్ల వయసు నుంచి కూడా టీకాలు ఇవ్వాల్సిన అవసరం రావచ్చు. ఇన్‌ఫ్లుయెంజా టీకా సీజనల్ వైరస్ నుంచి రక్షణ కల్పిస్తుంది. దీన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్–అక్టోబర్ నెలల్లో తీసుకోవాలి. ఎందుకంటే, ప్రతిసారీ వైరస్ తన రకం మార్చుకుంటుంది. కొత్త రకం వచ్చినప్పుడల్లా దాన్ని ఎదుర్కొనేందుకు కొత్త టీకా తీసుకోవాలి. ఇది సాధారణంగా సెప్టెంబర్–అక్టోబర్ నెలల్లోనే వ్యాపిస్తుంది. ఎలాంటి సమస్య లేనివారు కూడా ఆస్పత్రికి వెళ్లి, వైద్యుల సలహాతో ఇన్‌ఫ్లుయెంజా టీకా తీసుకోవచ్చు. అదే పైన చెప్పిన సమస్యలు ఉన్నవారికైతే మరికొన్ని ఇతర టీకాలూ ఇవ్వాల్సి ఉంటుంది.

ఎక్కువ కాలం ధూమపానం చేసేవారికి సీఓపీడీ లాంటి సమస్యలు లేదా ఊపిరితిత్తుల కేన్సర్ ఉండొచ్చు. అలాంటివారికి ఇన్‌ఫ్లుయెంజా, న్యుమోనియా, ష్రింగిల్స్ మూడు టీకాలూ సూచిస్తాం. ష్రింగిల్స్ టీకా అనేది నాడీవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. టీకాలు తీసుకున్న తర్వాత శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది, ఇన్ఫెక్షన్ల తీవ్రత, ఆసుపత్రిలో చేరే అవసరం, ప్రాణాపాయం తగ్గుతాయి.ఇప్పటికీ మన సమాజంలో చాలామందికి పెద్దవయసులో తీసుకోవాల్సిన టీకాల గురించి అవగాహన లేదు. వారికి సరైన సమాచారం కూడా లేకపోవడం వల్ల చాలా మంది టీకాలు వేయించుకోవడం లేదు. 50 ఏళ్లు దాటినవారు, వేరే సమస్యలు ఉంటే ఇంకా ముందుగానే వైద్యులను సంప్రదించి అవసరమైన టీకాలు సమయానికి తీసుకోవాలి. టీకాలు మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును రక్షించే ముఖ్యమైన ఆయుధం.

## నవీన్ యాదవ్‌ను నమ్మి ఓటెయ్యండి ...



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను నమ్మి ఓటేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.. ఈ మేరకు ఆమె జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మహిళా నేతలతో కలిసి ఇంటింటికి విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. విద్యావంతుడు, యువకుడైన నవీన్ యాదవ్ ను ప్రజలు సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా తెలిపారు. గతంలో రెండు సార్లు జూబ్లీహిల్స్ అభ్యర్థిగా పోటీ చేయడమే కాకుండా, నాటి నుంచి నేటి వరకు నిత్యం ప్రజల మధ్య ఉన్న ప్రజా నాయకుడని అన్నారు. బీజెపి, బిఆర్ఎస్ పార్టీల నేతల మాటలు నమ్మొద్దని ఓటర్లకు సూచించారు. రెండు పార్టీలు ఒకటేనని ఎవరికి ఓటు వేసిన మీ ఓటుకు విలువ ఉండదని అన్నారు. నవీన్ యాదవ్ ని గెలిపిస్తే జూబ్లీహిల్స్ లో అభివృద్ధికి కొదవ ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో పేదల కోసం మరింతగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టే అవకాశం ఉంటుందని సూచించారు. మహిళల కు జూబ్లీహిల్స్ లో రక్షణ దొరకాలి అంటే నవీన్ యాదవ్ గెలవాలని ఆమె పిలుపునిచ్చారు. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను, ఇందిరమ్మ పాలనను, రేవంత్ రెడ్డి పరిపాలనను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి గడపలో మహిళలు కాంగ్రెస్ నేతలకు బ్రహ్మరథం పడుతున్నట్టు ఆమె అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ పథకాలే ఆయనని గెలిపిస్తాయని ఆమె అన్నారు.



చివరి రోజు కళ్యాణ్ నగర్ వెంచర్ 3 వద్ద ప్రచారం లో డప్పు కొడుతున్న ఏఐసిసి కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి

## మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ముదిరాజ్ లు అన్ని రంగాలలో రాణించాలి : వీ.కే. మహేష్ ముదిరాజ్**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ముదిరాజ్ కులస్థులు అన్ని రంగాలలో రాణించాలని మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ముఖ్య సలహాదారులు వీ.కే. మహేష్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం యాదవనగర్ లోని ముదిరాజ్ సంఘం భవనంలో మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ముఖ్య సలహాదారులుగా వీ.కే. మహేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులుగా అర్.అశోక్, అధ్యక్షులుగా ఎం.యాదగిరి, ప్రధాన కార్యదర్శులుగా జే.నర్సింగ్ రావు, కే.వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.గణేష్, ఏ. వెంకటేష్, శ్రీనివాస్, కోశాధికారులుగా వాసు, నాగరాజుతో పాటు మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలిగా లక్ష్మీ, ఉపాధ్యక్షురాలిగా రమాదేవి, ఆరతిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల్లో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు కనీస సౌకర్యాలు లేక, అధికారులు పట్టించుకోక తీవ్ర మనోవేదనలకు గురవుతున్నామని మేడ్చల్, మల్కాజిగిరి టు బిహెచ్కె లబ్ధిదారుల జెఏసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో లబ్ధిదారుల జెఏసి నాయకులు సందీప్, శ్రీనివాస్ చారి, నర్సింగ్, వెంకటేష్ ,నరేష్ గౌడ్ ,మహమ్మద్ అహ్మద్, కుమార్, శ్రీశైలం లు విలేకరులతో మాట్లాడారు. ఆయా జిల్లాల పరిధిలోని 13 కాలనీలకు చెందిన 27,472 ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో గత రెండున్నర ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని చెప్పారు. కరెంట్ మీటర్లు, మంచినీరు, కాలుష్యపూరిత భూగర్భ జలాలు, పైపులైన్ల డ్యామేజీ, జనరేటర్లు, లిఫ్ట్ సౌకర్యం వంటి సమస్యలు తమను వేధిస్తున్నాయన్నారు. వీటికి తోడు జీరో వాటర్ బిల్ వర్తించక లక్షల్లో బిల్లులు వస్తున్నాయని అన్నారు. బహదూర్పురాలో స్ట్రీట్ లైట్ బిల్లులు కూడా నిర్వాసితులకే వేస్తున్నట్లుగా తెలిపారు మురహరి పల్లిలో రెండున్నర ఏండ్లు గడిచిన ఇండ్లకు సంబంధించిన పట్టాలు లబ్ధిదారులకు అందజేయలేదు అన్నారు. వీటికి తోడు రెసిడెన్షియల్ వెల్ఫేర్ పేరిట, సివరేజ్ ట్యాంక్ ల నిర్వహణ పేరిట దాదాపు రూ . 5 లక్షల బిల్లులు వేస్తున్నట్లుగా వెల్లడించారు. తాము ఈ డబుల్ ఇండ్లతో వేగలేక పోతున్నామని , కలెక్టర్లకు మొరపెట్టుకున్న అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదని చెప్పారు. ప్రభుత్వం స్పందించుకుంటే త్వరలో లబ్ధిదారులతో కలిసి ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహ భావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవం ప్రతీకలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఆదివారం బీహెచ్ఈఎల్ ప్రభుత్వ కాలేజీ ఆవరణలో తెలంగాణ శ్రీ వాసవి ఆర్య వైశ్య ఐక్యవేదిక, బీహెచ్ఈఎల్ ఓబీసీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద గోకుల్ కల్చరల్ %౮% వెల్ఫేర్ అసోసియేషన్ యాదవ సంఘం వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మంత్రి టీజీ భరత్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మంత్రి టీజి భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక వనభోజనాల కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్నారు. చెట్ల నీడలో భోజనం చేయడం ద్వారా ప్రకృతితో మనకున్న బంధాన్ని గుర్తు చేసుకుంటామని అన్నారు. బంధువులు, స్నేహితులు సంఘ సభ్యుల మధ్య ఐక్యత సంతోషాన్ని పెంపొందించుకుంటామని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం అలాగే పిల్లలకు సంస్కృతిని పరిచయం చేసే గొప్ప సంప్రదాయం కలిగిన పండుగ కార్తీక మాస వనభోజనాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజీరా గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల యోగానంద్, సురేష్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, నటరాజ్, మల్లేష్, శ్రీనివాస్, సత్యం, వినయ్, పలువురు ప్రముఖులు, తెలంగాణ శ్రీ వాసవి ఆర్య వైశ్య ఐక్యవేదిక, గోకుల్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ బిహెచ్ఇఎల్ యాదవ సంఘం సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టప్పాచబుత్ర పోలీసులు రాజకీయ వత్తిడితోనే తమపట్ల పక్షపాతం చూపి ధర్యాప్తును కాలయాపన చేస్తున్నారు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: టప్పాచబుత్ర పోలీసులు తమపట్ల పక్షపాతం చూపించి,తమమీద దాడికి పాల్పడినవారిమీద పూర్తిస్థాయిలో విచారణ జరపకుండ, రాజకీయ వత్తిడితోనే కేవలం ఐదుగురిమీద కేసులు నమోదుచేసి,బాధితులుగా నిలిచిన తమమీదమాత్రం ఏకంగా ఏనిమిది మందిమీద కేసులు నమోదు చేశారని,ఇందులో గొడవ జరిగిన సమయంలో లేని వ్యక్తినే ఏ-1గా పేర్కొనడం ఎంతవరకు సమంజసమని బాధితులు ఎం. కుందన్‌లాల్ సింగ్,ఎస్.బల్వీర్‌సింగ్,మోటేషా సతీష్ సింగ్,టి. ప్రవీణ్‌సింగ్‌లు ప్రశ్నిస్తున్నారు. ఆదివారం జియాగూడ కమేళా రోడ్డులోగల ఎస్.బి.ఏ. గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎం. కుందన్‌లాల్ సింగ్,ఎస్.బల్వీర్‌సింగ్,మోటేషా సతీష్ సింగ్,టి. ప్రవీణ్‌సింగ్‌లు మాట్లాడుతూ సెప్టెంబరు,12వ తేదిన జరిగిన ఘర్షణకు సంబంధించిన పూర్తి ఆధారాలను టప్పాచబుత్ర పోలీసులకు అందజేసినామని,ఆసమయంలో స్వయంగా అప్పటి టప్పాచబుత్ర ఇన్‌స్పెక్టర్ అభిలాష్‌సైతం సంఘటన స్థలానికి చేరుకుని,పరిస్థితులనుకూడ స్వయంగా చూశారని వారు గుర్తు చేశారు. సుమారు 150కిపైగా బయటి వ్యక్తులను తీసుకువచ్చి,తమ స్థలంలోకి ప్రవేశించేందుకు వచ్చారని,ఆ సమయంలో తమవారు వారిని అడ్డుకున్నారని,దీంతో ఒకరినొకరు తోసుకోవడం జరిగిందని,దీంతో తమమీద దాడికి దిగిన వారు బలవంతంగా లోపలికి ప్రవేశించి తమవారిమీదే దాడికి దిగి కొట్టడంవల్ల,కుందన్‌లాల్ సింగ్ ముక్కుపైన,ముఖంపైన స్వల్పంగా గాయాలు అయ్యావని, ఈవిషయం గురించి తాము టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికి,అక్కడి పోలీసులుమాత్రం రాజకీయ వత్తిడి మేరకు ఈ కేసు ధర్యాప్తును ముందుకు సాగకుండ నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. 2003 సంవత్సరంలో వల్లబ్‌దాస్ కుమారులనుంచి 15 ఏకరాల స్థలాన్ని కొనుగోలు చేశామని,అప్పటినుంచి ఆ స్థలం తమ స్వాధీనంలోనే ఉందని,ఆకస్మాత్తుగా వల్లబ్‌దాస్ కూతురువచ్చి, ఈ స్థలంలో తన వాటా కింద 3ఏకరాల స్థలం ఉందని,అట్టి స్థలం కబ్జా అవుతుందని తెలియడంతో తాను స్థలాన్ని చూడడానికి వచ్చానంటూ డొంక తిరుగుడు మాటలు మాట్లాడుతుందన్నారు. ఒకవేళ ఆమెకు న్యాయంగా తండ్రి ఆస్తి వాటా రావాల్సి ఉంటే , కోర్టుద్వారా సర్వ హక్కులు కలిగి ఉన్నట్లు తగిన పత్రాలను చూయించకుండ, బయటినుంచి మహిళలను,యువకులను రప్పించుకుని ,తమ స్థలంలోకి ప్రవేశించి,ఘర్షణ వాతావరణాన్ని దృష్టించిందన్నారు. ఈ ఘటన విషయంలో టప్పాచబుత్ర పోలీసులు రాజకీయ వత్తిడివల్ల తమ వారిపట్ల పక్షపాతం వహించడంవల్లనే,తమకు పూర్తి స్థాయిలో తగి న న్యాయం జరుగడంలేదని, ఈ ఘర్షణకు సంబంధించిన కేసును నిష్పక్షపాతంగా ఏలాంటి వత్తిడికి లోను కాకుండా నిష్పక్షపాతంగా ధర్యాప్తు చేయించి, తమకు తగిన న్యాయం చేయాలని వారు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌కు విన్నవించుకుంటున్నారు.

# ప్రజల కోసం ఆశించకుండా అడుగు వేయాలి

**- రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్**

**- ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు రాష్ట్ర అధ్యక్షులు సూర ప్రవంతి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ , సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ,జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం దగ్గర కావాలంటే సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. అధికారుల నుంచి ప్రభుత్వ సమాచారం పొందడం పౌరుల హక్కుగా తెలిపారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ స్థాపించి సంవత్సరం పూర్తి చేసుకోవడం శుభపరిణామంగా అభివర్ణించారు. సంస్థను పట్టుదలగా నడుపుతున్న డాక్టర్ చంటి ముదురాజును ఈ సందర్భంగా అభినందించారు.ఈ సంవత్సర కాలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేయడం సంతోషకరమన్నారు.అనంతరం చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, ఆలస్యం, లంచగొండితనం వంటి అంశాలపై ఆర్.టి.ఐ దరఖాస్తులు సమర్పించామని అన్నారు.ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడం,ప్రజలకు అందని సేవలను వెలుగులోకి తేవడం చేశామని తెలిపారు.




రానున్న రోజుల్లో ప్రతి జిల్లాలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం, యువతను సమాచార హక్కు ఉద్యమంలో భాగం చేయడం, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా నిలవడం వంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఆ సంస్థ కార్యకర్తలు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తారని అన్నారు. చివరగా సభ్యులంతా కేక్ కట్ చేసి, ముఖ్య అతిథిని శాలువతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రాఘవేంద్ర, అధికార ప్రతినిధి కాశీ సతీష్ కుమార్, కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, ప్రకాష్ పటేల్ , రాజశేఖర్, రామకృష్ణ, మల్లేష్, రమ్యశ్రీ, సౌజన్య, ప్రియా, ప్రవీణ్, రాములు తదితరులు పాల్గొన్నారు

# మాగంటి సునీతను గెలిపించండి : కేటీఆర్





జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్‌గూడ డివిజన్‌లో జరిగిన రోడ్‌షోలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కళాకారుల ధూంధాం ప్రదర్శన రోడ్లను సందడియతో నింపింది. కేటీఆర్ మాట్లాడుతూ ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం%ూ% రెండు కళ్లలా తెలంగాణను అభివృద్ధి చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్‌ది. కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి, ప్రజలకు మోసం చేసింది." కెసిఆర్ పాలనలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పుంజుకుంది, అయితే కాంగ్రెస్ వచ్చాక మార్కెట్ పూర్తిగా స్థబ్దం అయిందని విమర్శించారు. ఓటర్లకు పిలుపు మీ ఓటు చాలా విలువైనది. మీరు ఓటు వేయడానికి రాకపోతే, దొంగ ఓట్లు వేసే అవకాశం కాంగ్రెస్‌కు వస్తుంది. అందువల్ల ప్రతి ఓటర్ తప్పనిసరిగా పోలింగ్‌కు రావాలి.బ్యాలెట్ పేపర్‌లో 3వ నంబర్ వద్ద ఉన్న కారు గుర్తుపై ఓటేసి,మాగంటి సునీత గారిని గెలిపించాలిని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్ నుండి జూబ్లీహిల్స్ ప్రజలకు హామీ

"కేసీఆర్ హయంలో ఏర్పాటైన అభివృద్ధి కార్యక్రమాలు మళ్లీ వేగం పడాలంటే, జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా మళ్లీ ఎగరవాలి.సునీతమ్మను గెలిపించి కాంగ్రెస్‌కు దిమ్మ తిరిగే సమాధానం ఇవ్వండి అన్నారు.

## విద్యార్థులకు మార్శల్ ఆర్ట్స్ ముఖ్యం...!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్ లోనూ శిక్షణ పొందాలని వారి రక్షణకు అది ఎంతో ఉపయోగపడు తుందని %శ్రీ%హైదరాబాద్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి. కృష్ణ, మీర్ వహాజ్ అలీఖాన్, అన్నారు.,గాంధీనగర్ డివిజన్ గాంధీనగర్ కెనరాబ్యాంక్ జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్లో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ బి. కృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్, కలర్బెల్ట్ సర్టిఫికెట్ల ప్రదానకార్యక్రమం కలర్ బెల్ట్ సర్టిఫికెట్లు పొందిన 100,మంది పైగా విద్యార్థులు తైక్వాండో ప్రదర్శనలు జరిగాయి. ఈసందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన కృష్ణ, మీర్ వహాజ్ అలీఖాన్లు మాట్లాడుతూ సర్టిఫికెట్లు, బెల్టు పొందిన విద్యార్తులను అభినందించారు. మహిళలు కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్చు కుంటే రక్షణ కోసం ఉపయోగ పడుతుందన్నారు. ఎగ్జామినర్ మాస్టర్ సంజయ్, అస్రాఫ్ ,లక్ష్మీనారాయణ, స్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నవంబర్ 22 న యూత్ లిటరేచర్ ఫెస్టివల్ జరుపనున్నట్లు సమూహ కార్యవర్గ సమావేశం ప్రకటించింది.వెబ్సైట్ ఓపెనింగ్ చేశారు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు. భూపాతి వెంకటేశ్వర్ రావు ఎ కె ప్రభాకర్ పసునూరు రవీందర్ ,సామిడి జగన్ రెడ్డి ,మెర్సీ మార్గరేట్టు,స్కైబాబ యువరాణి,నాళేశ్వరం శంకరం మోత్కురు శ్రీనివాస్, శ్రీనీధి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఆఖరి దశకు హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్

**-హెచ్‌పీఎల్ సహ వ్యవస్థాపకులు యశ్వంత్ బియ్యాల**




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్(హెచ్‌పీఎల్) ప్లే ఆఫ్స్ బెర్త్స్ కోసం ఎనిమిది జట్లు హెూరాహెూరీగా తలపడుతుండగా లీగ్ చివరి దశకు చేరుకుందని సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్, ఎంటర్‌టైన్‌మెంట్, హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్(హెచ్‌పీఎల్) సహ వ్యవస్థాపకులు యశ్వంత్ బియ్యాల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 13న తొలి సీజన్ గ్రాండ్ ఫైనల్ జరుగనుండగా ఈ వారం హెచ్‌పీఎల్ వీకెండ్ మ్యాచ్‌లకు అభిమానులతో పాటు స్టార్స్ మద్దతు గణనీయంగా పెరిగిందన్నారు. హైదరాబాద్ స్పోర్టింగ్ క్యాలెండర్‌లో హెచ్‌పీఎల్ ఓ మైలురాయిగా నిలుస్తోందన్నారు. ఈ వీకెండ్ హెచ్‌పీఎల్ మ్యాచులను భారత బ్యాడ్మింటన్ స్టార్స్ చిరాగ్ శెట్టి, సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డిలు వీక్షించినట్లు తెలిపారు. సినీ దర్శకులు తరుణ్ భాస్కర్, ఆరు సార్లు ఐపీఎల్ చాంపియన్, మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, సినీ నటుడు సుశాంత్ అనుమోలులు ఈ వారాంతపు హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ మ్యాచ్‌లను వీక్షించి ఇటు ప్యాడ్లర్లు, అటు అభిమానుల్లో జోశ్ పెంచారని తెలిపారు.

# ప్రతిపక్షాలకు భంగపాటు తప్పదు



## మా వైపే జూబ్లీహిల్స్ ఓటర్లు : మంత్రి శ్రీధర్ బాబు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతిపక్షాలకు భంగపాటు తప్పదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయే అందరి పార్టీ కాంగ్రెస్ వైపే నియోజకవర్గ ఓటర్లంతా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఆయన ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అపార్ట్ మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల అసోసియేషన్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి గత కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు, చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ఓటర్లకు వివరించారు. నగరాభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై సలహాలు సూచనలు స్వీకరించారు. తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పాలకులు నగరాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లను నిర్మించి మొత్తం నగరాన్ని అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకున్నారన్నారు. కానీ... క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి వేరని, ఇప్పటికీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని చాలా కాలనీలు, బస్తీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. అయినా... తమ ఉనికిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ బురద జల్లే రాజకీయాలకు పాల్పడుతున్నాయన్నారు. పదే పదే మా ప్రభుత్వంపై అవాస్తవాలను ప్రచారం చేస్తూ ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడేలా నిపుణుల మార్గనిర్దేశంలో పకడ్బందీ ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని పునరుద్ఘాటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి కాంగ్రెస్ అభ్యర్థికి మాత్రమే ఉందన్నారు. పది మందికి మంచి చేయాలనుకునే నవీన్ యాదవ్ గెలిస్తే ఈ నియోజకవర్గానికి మంచి జరుగుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# మూసాపేట్ సర్కిల్‌లో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు

- టౌన్‌ప్లాన్ విభాగమే.. ఓ మాయాజాలం
- అడిగినంత ఇస్తే చాలు అనధికార కట్టడాలకు అడ్డగోలు అనుమతులు
- పేరుకే నిబంధనలు... పాటించని అవినీతి అధికారులు
- మొద్దు నిద్రలో సర్కిల్ అధికారులు
- కనుచూపుమేరలో కూడా కనిపించని ఎన్ఫోర్స్మెంట్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది. అధికారులను ప్రసన్నం చేసుకుంటే చాలు ఎన్ని అక్రమ నిర్మాణాలనైనా యదేచ్ఛగా నిర్మించుకోవచ్చుననే ధీమాతో అక్రమ నిర్మాణదారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈ సర్కిల్లో అవినీతి అధికారులు నిబంధనలను గాలికి వదిలేశారు . అడ్డగోలు విధానాలతో అక్రమ నిర్మాణదారులకు, అక్రమాలకు రాచబాట వేస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పక్కా ప్లానింగ్‌తో అవినీతికి పాల్పడుతూ స్థానిక నాయకులు సహకారంతో ఎవరికి తోచిన విధంగా, అందిన కాడికి అందినంత దండుకుంటున్నారని ఆరోపణలు గుప్పుకుంటున్నాయి. ఇదంతా మూసాపేట్ సర్కిల్ పరిధిలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా జరుగుతున్న పట్టించుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చే టౌన్ ప్లానింగ్ అధికారులే అయినా... అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేస్తున్నా పర్యవేక్షణ లోపిస్తుందని ఆరోపణ వినిపిస్తున్నాయి. అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే నిర్లక్ష్యం చేయడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కనుచూపుమేరలో కూడా కనిపించని ఎన్ఫోర్స్మెంట్

మూసాపేట్ సర్కిల్ అంజయ్య నగర్ లో అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు కొనసాగుతున్న సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. స్థానికులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఫిర్యాదు చేసినా... అధికారులపై ఒత్తిడి తెచ్చినా...కేవలం నోటీసులతో సరిపెడుతున్నారని, నోటీసు



అందుకునే నిర్మాణదారుడు డబ్బులిస్తే చాలు ఆ నిర్మాణం జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేమని అడిగితే సరైన ఎన్ఫోర్స్మెంట్ లేదని, స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారు.

తెర వెనుక రాజకీయ నాయకులు మూసాపేట్ సర్కిల్లో కొన్నేళ్లుగా కొనసాగుతున్న అక్రమ కట్టడాల వెనుక అన్ని పార్టీల నేతల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో ఉన్న నాయకుడి హయాంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో చక్రం తిప్పిన వ్యక్తే మళ్లీ ఇప్పుడు అడ్డగోలు వ్యవహారాలు నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు ప్రైవేటు వ్యక్తుల సిఫారసు మేరకు టౌన్ ప్లాన్ అధికారులు పనిచేయడం స్థానికులకు విస్మయం కలిగిస్తోంది. దళారుల ద్వారా బేరసారాలు చేసి.. అధికారులకు నగదు ముట్టజెబుతున్నట్లు తెలుస్తుంది. అవినీతికి అలవాటు పడ్డ అధికారులు దళారుల దగ్గర అందినంత దండుకొని వారికి అనుకూలంగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ బీజేపీ ఖాయం : బండి సంజయ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ లో బీజేపీ విజయం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం యూసఫ్ గూడ డివిజన్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సాయిరాం మనోర్ అపార్ట్మెంట్ కమ్యూనిటీలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్ర రెడ్డి, యూసుఫ్ గూడ బిజెపి నాయకులు తాత రవి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, మాజీ మ్మెల్యే చింతల రామచేంద్ర రెడ్డి, జూబ్లీహిల్స్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి, బీజేపీ స్టేట్ జనరల్ సెక్రటరీ అశోక్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సురభి నవీన్, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి తాత రవి, డివిజన్ అధ్యక్షులు కాట్రాజ్, రాజశేఖర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులపైనే దేశ భవిష్యత్



మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారత్ బాలోత్సవం కార్యక్రమం రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సముద్రాల వేణుగోపాల చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలల దినోత్సవం కేవలం ఆనందోత్సాహాల కోసం మాత్రమే కాదని ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణతో పాటు రక్షణ పొందే హక్కు ఉందన్నారు. బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని, పిల్లలకు సురక్షిత ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలన్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం సంగీత, నృత్య గురువులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, సంగీత, నాట్య గురువులు నాగ వరలక్ష్మి, విజయలక్ష్మి, కళాశారద, మానస, భారత్ ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి లయన్ రమణ లలితారావు తదితరులు పాల్గొన్నారు.




సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

### ఆన్‌లైన్ ట్రేడింగ్–ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలంటూ నగరవాసులను

# హెచ్చరిస్తున్న సిటీ పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేవలం లక్ష రూపాయల పెట్టుబడితో కోట్లు వస్తాయా?....ఆన్‌లైన్ టాస్కల జోలికి ఏమాత్రం వెళ్ళవద్దు?.....మల్టీ లెవల్ మార్కెటింగ్ ట్రాప్‌లో పడవద్దు!....మీ ఆశే వారి పెట్టుబడి!....పెట్టుబడి విషయంలో ఆచితూచి అడుగు వేయండి!..... వాట్సాప్ మెసేజ్‌ను నమ్మి పెట్టుబడులు పెడుతున్నారా?......పార్ట్ టైమ్ జాబ్‌ల పేరిట ఎస్.ఎం.ఎస్. స్కామ్,పార్ట్ టైమ్ జాబ్‌ల ప్రకటనల భాగోతం!....ఇంట్లో ఉంటూనే లక్షలు సంపాదించవచ్చా?.....ఈ– ట్రేడింగ్ పాతాలతో జర భద్రం?.....క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడుతున్నారా!.....ఆన్‌లైన్ ట్రేడింగ్ టిప్స్ మహా డేంజర్!.....వంటి మోసాలపై తెలంగాణ పోలీస్ స్పందించి, అమాయకులు సైబర్ మోసగాళ్ళ చేతిలో పడకుండ ఉండేందుకుగాను,అమాయకులను ముందు జాగ్రత్త చర్యగా అప్రమత్తం చేసేందుకు ప్రత్యేకంగా కరపత్రాలద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలను అప్రమత్తం చేసేందుకు నడుంబిగించింది. తెలంగాణ పోలీసు ఆదేశాలమేరకు ,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి.సి. సజ్జనర్ ,ప్రత్యేకంగా నగరంపై ఆన్‌లైన్ ట్రేడింగ్,ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. హైదరాబాద్ నగరవాసులను సైబర్ నేరగాళ్లు అమాయకులను నిండా మోసగించి, వారి ఖాతాలను ఖాళీ చేస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్ ప్రత్యేకంగా ఆన్‌లైన్ ట్రేడింగ్,ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపట్ల నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని,సైబర్ మోసగాళ్లు సోషల్ మీడియా,టెలిగ్రామ్,వాట్సాప్ గ్రూపులద్వారా అత్యధిక లాభాలు లేదా గ్యారంటీగా లాభాలను అందిస్తామంటూచెప్పి అమాయకులను గాలంవేసి,నిండా పోసగిస్తున్నారని,వారిపట్ల నగరవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ హైదరాబాద్ సిటీ పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్‌వారు హెచ్చరిస్తున్నారు. ఈ మోసగాళ్లు నకిలీ వెబ్‌సైట్లను,ట్రేడింగ్ డాష్ బోర్డులు,యాప్‌లను వాడి నకిలీ లాభాలు చూపించి, మరిన్ని పెట్టుబడులు పెట్టమంటూ అమాయకలను ప్రలోభపెడుతున్నట్లు యూనిట్‌వారు తెలిపారు. నగరవాసులు నిర్ధారించని ప్లాట్ఫారమ్లలో పెట్టుబడి పెట్టకుండా, ఆన్‌లైన్ లాభ **వాగ్దానాలను నమ్మకూడదని ఆయన హెచ్చరించారు.**

నకిలీ సంస్థల్లో లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే కోట్లు ఏలా వస్తాయి?..... ట్రేడింగ్ పేరిట జరుగుతున్న స్కామ్స్‌లపట్ల జాగ్రత్తగా ఉండాలని.... వాట్సాప్,ఇన్‌స్టాగ్రామ్‌టెలిగ్రామ్‌లో వచ్చే యాడ్స్‌ను ఏమాత్రం నమ్మవద్దని,లక్ష






రూపాయల పెట్టుబడితో కోట్లు వస్తాయంటే .... ఖచ్చితంగా మోసపోవడమే, ఈజీ మనీకోసం ఆశపడితే,బ్యాంకు ఖాతా ఖాళీ చేసుకోవల్సిందే..... ఏ.పి.కె. ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయవద్దని, ఆపరిచిత లింక్స్‌ను క్లిక్ చేయవద్దు....

**ఆన్‌లైన్ టాస్కల జోలికి ఏమాత్రం వెళ్ళవద్దు.....**

ఆన్‌లైన్ టాస్కలు అడిగితే డబ్బులొస్తాయంటే ఏమాత్రం నమ్మవద్దు.....ఆపరిచిత వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలను ఏమాత్రం ఇవ్వరాదు స్పిన్ వీల్స్,టాస్కలు అడిగితే డబ్బులు రావు, మీ ఖాతాలు ఖాళీ అవుతాయి.... సైబర్ మోసగాళ్ళ వలలో పడకండి సైబర్ స్మార్ట్ సిటిజన్‌గా వ్యవహారించండి.

**మల్టీ లెవల్ మార్కెటింగ్ ట్రాప్‌లో పడకండి...**

పార్ట్ టైమ్ జాబ్ చేస్తూ లక్షల్లో సంపాదించవచ్చంటూ ప్రకటనలు,జాయినింగ్ ఫీజు పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారు. మీకు మీరే బాస్.... అంటూ మోసపూరిత ప్రకటనలు.... సొంత టీమ్ రెడీ చేసుకొండి అంటూ కబుర్లు, మరికొందరిని చేర్పిస్తే లక్షల్లో సంపాదించవచ్చు అంటూ ఆశలు రేకెత్తిస్తున్నారు. మల్టీ లెవల్ మార్కెటింగ్ వలలో పడకండి...మీతో పాటు మరికొందరిని ఆ మోసపు ఊబిలోకి దించకండి.....

**పెట్టుబడి విషయంలో ఆచితూచి అడుగువేయండి.....**

తెలియని వారిని నమ్మి గుర్తింపులేని సంస్థల్లో డబ్బులను పెట్టుబడి పెట్టవద్దు.... గ్రూపుల్లోవచ్చే మెసేజ్‌లను ఏమాత్రం నమ్మరాదు.... పెట్టుబడి పెట్టేముందు ఆయా సంస్థల వివరాలను పూర్తిగా నిర్ధారించుకోండి. ఏ కంపెనీల్లో పెట్టుబడి పెడుతున్నారో ఒకసారి చూడండి. తెలియని వెబ్‌సైట్లు,యాప్స్‌ను అస్సలు నమ్మవద్దు.... పెట్టుబడి వంటి కీలక విషయాల్లో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించవద్దు.....

**మీ ఆశలే సైబర్ దొంగల పెట్టుబడి సుమా!.....**

కేవలం వేల రూపాయలు ఫలానా సంస్థలో పెట్టుబడి పెడితే లక్షలాది రూపాయలు వస్తాయన్న ప్రకటనలన్ని పూర్తి అబద్ధం. అత్యాశతో తీసుకునే ఒక నిర్ణయం మిమ్మల్ని నిండా ముంచడమేగాక మానసికంగా బాధకు గురిచేస్తోంది తస్మాత్ జాగ్రత్త......సులువుగా డబ్బులు వచ్చేస్తాయన్నది కేవలం వట్టి భ్రమలే... ఇలాంటి భ్రమలపట్ల అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత కాల్స్‌కు వెంటనే స్పందించకండి. మీ బ్యాంకు వివరాలు,ఏ.టి.ఎం.పిన్,ఓ.టి.పి. ఏవ్వరితోను షేర్ చేయవద్దు.

**వాట్సాప్ మెసేజ్‌లను నమ్మి ఏమాత్రం పెట్టుబడులు పెడుతున్నారా ! అయితే కాస్త జాగ్రత్త**

ఫలానా సంస్థల్లో పెట్టుబడులు పెట్టే విషయంలో నేడు ఎంతో జాగ్రత్తగా ఉండవల్సిన అవసరం ఎంతో ఉంది. తెలియని వాట్సాప్ గ్రూపుల్లో జాయిన్ కావద్దు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే ఇన్‌వెస్ట్‌మెంట్ టిప్స్ నమ్మొద్దు. ఈజీ మనీ ఆశతో ఏలాంటి లింక్స్ క్లిక్ చేయవద్దు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే ఏ.పి.కె. ఫైల్స్ డౌన్ లోడ్ చేయవద్దు. అపరిచితుల మాటలు ఏమాత్రం నమ్మి డబ్బులు ఇవ్వకండి. పెట్టుబడులపై అపరిచితులపై ఏమాత్రం చర్చించవద్దు.




**పార్ట్ టైమ్ జామ్ స్కామ్‌లపట్ల అప్రమత్తం ఉండండి....**

గుర్తించని లింక్‌లను ఏమాత్ర క్లిక్ చేయవద్దు.అపరిచిత వ్యక్తులతో ఏమాత్రం వ్యాపార లాబాదేవీలు జరుపవద్దు. బి వేర్ ఆఫ్ పార్ట్ టైమ్ జాబ్ ఎస్.ఎం.ఎస్. స్కామ్‌లపట్లకూడ నగర ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కంగ్రాట్స్.... మీరు మా సంస్థలో జాబ్ సంపాదించారు.




అందుకుగాను ముందుగా రూ.50,000లలు చెల్లిస్తే,జాబ్ మీ సొంతం అవుతుంది. ఇలాంటి మోసపూరితమైన మాటలు నమ్మవద్దు.

**ఇంట్లోనే ఉంటూ లక్షలు సంపాదించవచ్చంటూ ఘరానా మోసాలు**

పార్ట్ టైమ్ జాబ్ ప్రకటనలతో చాలా జాగ్రత్తగా ఉండాలి. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు... వేల రూపాయలు వస్తాయి అన్నది పూర్తి మోసపూరితం. రివ్యూలు ఇస్తే కాసులు కురుస్తాయనేది పూర్తి అబద్ధం. గృహిణులు,విద్యార్థులు,రిటైర్డ్ ఉద్యోగులే సైబర్ మోసగాళ్లు టార్గెట్‌గా పెట్టుకుంటారు. సోషల్ మీడియాలో కనిపించే ఇలాంటి ప్రకటనలను ఏమాత్రం నమ్మకండి. ఏట్టి పరిస్థితుల్లోను వాటికి ఏమాత్రం స్పందించవద్దు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయండి.

ఈ– ట్రేడింగ్ పాతాలతో జర భద్రంగా ఉండడం ఎంతో మంచిది.....

తెలియని వ్యక్తులు చెప్పే ట్రేడింగ్ టిప్స్‌ను ఏమాత్రం పాటించవద్దు. వాట్సాప్,టెలిగ్రామ్ గ్రూపుల్లో యాడ్ చేస్తే లెఫ్ట్ అవ్వండి. ఆలాంటి గ్రూపులను రిపోర్ట్ చేయండి. అపరిచితులు పంపించే లింక్స్‌ను క్లిక్ చేయవద్దు. ఏవరు ఫోర్స్ చేసిన ఏ.పి.కె. ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయవద్దు. సులభంగా సంపాదించాలనే ఆశతో సర్వం కోల్పొవద్దు. ఈజీ మనీ ఉచ్చులో ఏమాత్రం పడవద్దు.

**క్రిఫ్టో కరెన్సీలో పెట్టుబడులు పెడుతున్నారా.... అయితే జాగ్రత్తగా ఉండండి.....**

లక్ష పెడితే కోట్లు వస్తాయంటూ సంస్థలు ఆశ పెడతారు. ఫేక్ స్క్రీన్ షాట్లతో మిమ్మల్ని బురిఢి కొట్టేస్తారు. టెలిగ్రామ్ గ్రూప్స్‌లో టిప్స్ చెబుతారు. వేయ్యితో మొదలుపెట్టి లక్షలవరకు డబ్బులు వసూలు చేస్తారు. అత్యాశకు వెళ్ళామంటే... అంతే సంగతులు సుమా.... ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి. లేకపోతే మీ డబ్బులు మునిగిపోవడం ఖాయం.

**ఆన్‌లైన్ ట్రేడింగ్ టిప్స్ మహా డేంజర్‌లాంటిది....**

ఉచిత ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్రకటనలు ఏమాత్రం నమ్మకండి. వాట్సాప్,టెలిగ్రామ్ గ్రూపుల్లో లింక్ క్లిక్ చేయవద్దు. ట్రేడింగ్ టిప్స్ అంటూ సర్వం దోచేసే కుట్రలాంటిది. లింక్ క్లిక్ చేస్తే మీ ఫోన్‌లోకి మాల్‌వేర్. మీ వ్యక్తిగత డేటా చోరీ కావడం ఖాయం. సైబర్ మోసాలపై అవగాహన ఎంతో అవసరం. సైబర్ నేరాలపై మీ సన్నిహితులనుకూడా ఆలార్ట్ చేసి,వారు సైబర్ మోసగాళ్ళ ఉచ్చులో పడకుండ అప్రమత్తం చేయండి. తెలంగాణ రాష్ట్ర పోలీస్ తరపున,నగర సిటీ పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్ వారు, అమాయకులు సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండ ఉండేందుకుగాను ప్రత్యేకంగా జారీ చేసిన ఈ అవేర్‌నెస్ ప్రకటనలపట్ల రాష్ట్ర,నగర ప్రజలు ఇప్పటికైన అప్రమత్తంగా ఉండాలని,ఏవరైనా సైబర్ మోసాలకు గురిఅయితే,వెంటనే 1930 అనే నెంబర్‌కు కాల్ చేయవచ్చని పోలీసు శాఖ అధికారులు తెలియజేస్తున్నారు.




